Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamijal, Rangareddy-Dist-501510.

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 24 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# యువ నాయకులకు ప్రోత్సాహం..

## ◈ ఉన్నత చదువుల కోసం ఆశ్రయించిన వారికి సహకారం..

## ◈ వైద్యం విషయంలో ఆపద వస్తే ఆదుకునే గుణం..

## ◈ బి. సి ల కోసం పోరాటం..








**చండూర్, శాసన సభ ప్రతి నిధి (సుధాకర్ ) :** అనంత చంద్రశేఖర్ గౌడ్ చండూరు మున్సిపాలిటీ అంగడిపేటలో 1977లో జన్మించడం జరిగింది. ఇతను నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. చంద్రశేఖర్‌గౌడ్ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో సాగింది. ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లారు. అక్కడ డిగ్రీ, పీజీ చదువుకుకున్నారు. ఈ క్రమంలో వచ్చిన ఇబ్బందులను పరిశీలించి బీసీ సంఘంలో పనిచేస్తూ బీసీల కోసం పోరాటాలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ వసతులు, గురుకుల పాఠశాలలో సీట్లు ఇప్పిస్తూ తనదైన శైలిలో సహాయం చేస్తూ ఉండేవారు. తదనంతరం పేదలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో ప్రత్యక్ష రాజకీయాల వైపు దృష్టి మరల్చారు. తెలంగాణ టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాన్నిహిత్యంతో పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ తరదైన ముద్ర వేసుకున్నిరు చంద్రశేఖర్ గౌడ్. ప్రస్తుతం చండూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందకు సాగుతున్నారు. గ్రామాల్లో యువ నాయకులను ప్రోత్సహిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఎవరైనా చదువు కోసం సలహా అడిగితే వారికి దిక్సూచిగా నిలుస్తున్నారు. గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు ఎవరైనా తనను ఆశ్రయిస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వారికి సహాయం చేస్తున్నారు. ఎలాంటి శుభకాకార్యాలు, జన్మదిన వేడుకలు, పెళ్లిరోజులాంటి వేడుకలను ఆశ్రమాల్లో జరుపుకుంటూ అనాథ పిల్లలకు తోడ్పాటునందిస్తున్నారు. గత 14 సంవత్సరాలుగా ఇదే తరహాలో ముందుకెళ్తున్నారు. చంద్రశేఖర్‌గౌడ్ కార్యక్రమాలను చూసిన ఎంతోమంది ఆయన దారిలో నడుస్తున్నారు. ఇక తన స్వగ్రామంకోసం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమని చంద్రశేఖర్‌గౌడ్ నమ్మారు. తెలంగాణ ఐకాన్ రాజగోపాల్ రెడ్డితో ప్రయాణం ప్రారంభించిన ఆయన అతి తక్కువ కాలంలోనే మంచిపేరు సాధించారు. నమ్మకం, క్రమశిక్షణతో మెలుగుతూ పార్టీ ముఖ్యుల్లో ఒకరిగా వెలుగొందుతున్నారు. ఇలాంటి వ్యక్తికి ఉన్నత పదవులు లభిస్తే మంచిపనులు చేస్తారని ప్రజలు నమ్ముతున్నారు. చంద్రశేఖర్ గౌడ్‌కి అత్యున్నత పదవులు దక్కాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.

# యాచారం పీఏసీఎస్ బలోపేతానికి కృషి

## రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

## యాచారం పీఏసీఎస్ ఆకస్మిక తనిఖీ





**యాచారం శాసనసభ న్యూస్, (అక్టోబర్ 23) :** యాచారం పీఏసీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఏసీఎస్ నూతనంగా నిర్మించిన గోడౌన్ బిల్డింగ్ ను సందర్శించారు. అనంతరం సొసైటీ పని తీరు, సొసైటీలో ఉన్న సమస్యలను చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...యాచారం సహకార సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులు కూడా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కూడా పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రైతు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అనంతరం సొసైటీ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, యాచారం పీఏసీఎస్ సీఈవో నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి నితిన్ ఆచూకి లభ్యం

## - తల్లిదండ్రులకు అప్పగించిన ఇబ్రహీంపట్నం పోలీసులు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధినిధి అక్టోబర్ 23 :** ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాలలో చదువుతున్న 9 వ తరగతి విద్యార్థి జి. నితిన్ తండ్రి మల్లేష్ 12 గ్రామం మేడిపల్లి యాచారం మండలం. 22 తేదీ ఉదయం 8 ప్రాంతంలో పాఠశాలలో ఎవరికీ చెప్పకుండా స్కూల్ వెనక భాగం నుండి పరీక్షల భయంతో పారిపోవడం జరిగింది. దీంతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా బాబు ఉప్పల్ పరిధిలో ఉన్నట్లు తెలుసుకొని తీసుకువచ్చి తగిన విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి వాళ్ల తల్లిదండ్రులకు బుధవారం నాడు అప్పగించడం జరిగింది. బాబును వెతికి అప్పగించినందుకు నితిన్ తల్లిదండ్రులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 23 :** ట్రైనీ ఐఏఎస్ అధికారులు జర్పులతండాను మూడవరోజు సందర్శించిన సందర్భంగా అంగన్వాడి సెంటర్లో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పార్వతి, సుగుణ, అంగన్వాడీ టీచర్ సరిత, జయమ్మ, పద్మ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించని ఐకెపి

**నాంపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 23 :** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలియజేసినా ఇప్పటివరకు నాంపల్లి మండల ఏపీఎం వినోద్ కుమార్ ప్రారంభించలేదు. ఐకెపి కేంద్రానికి ల్యాండ్ దొరుకుతలేదని కుంటి సాకులు చెపుతున్నాడని తెలుస్తోంది. రైతులు ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించక పోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు.

# నల్లగొండ జిల్లా సగర సంఘం కమిటీ రద్దు

## నవంబర్ 3న జిల్లా ఎన్నికలు

### ఎన్నికల ప్రచార కమిటీ నియామకం



**చండూర్, అక్టోబర్ 23 (శాసనసభ న్యూస్):** నల్లగొండ జిల్లా సగర సంగం కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు. చండూర్ లో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఇప్పటివరకు గత ఐదు సంవత్సరాలుగా పనిచేసిన జిల్లా కమిటీ కాలపరిమితి పూర్తి కావడంతో రద్దు చేస్తున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. జిల్లా నూతన కమిటీ నవంబర్ మూడవ తేదీ ఆదివారం రోజున ఏర్పాటు చేయనున్నట్లు అందుకు ఎన్నికలు జరపనున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ గా రాష్ట్ర కమిటీ లో పనిచేస్తున్న సందుపట్ల లక్ష్మణ్ సగర కన్వీనర్ గా కో కన్వీనర్లుగా కల్లెటట్ల చిన్న మారయ్య సగర, గంట కృష్ణ సగర, గంట రాములు సగర లు నియమితులయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి శివప్రసాద్ సగర, కోశాధికారి దయాసగర, సీనియర్ సంఘ నాయకులు రవికుమార్ సగర, కంచర్ల అంజయ్య సగర, రామకృష్ణ సగర, కరుణాకర్ సగర, నాగరాజు సగర, ప్రవీణ్ సగర, గంట శ్రీనివాస్ సగర, పెండెం వెంకటేష్ సగర, బల్గూరి లక్ష్మయ్య సగర, కొలుగూరి లింగయ్య సగర తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు మాటున పచ్చదనం బుగ్గి

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 23 :** రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవాన్ని చేపట్టింది. కోట్లకొద్దీ మొక్కలు నాటిస్తూ వాటిని పరిరక్షించేందుకు చర్యలుచేపడుతోంది. కానీ మ–రోవైపు అక్రమార్కుల కక్కుర్తిపడి పర్యా వరణాన్ని నల్లగా మారుస్తున్నారు. బాగా ఎదిగిన వేలాది చెట్లుబొగ్గు పాలవుతున్నాయి. పొలాలు, రహదారుల వెంట ఉన్న పెద్ద పెద్ద చెట్లను కొట్టేస్తూ వాటి కలపను బొగ్గుగా మార్చిఅమ్ముకుని సోమ్ము కుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధి నుంచేఏకంగా నెలనెలా వెయ్యి లారీలకుపైగా బొగ్గు ఇతరరాష్ట్రాలు, ప్రాంతాలకు రవాణా అవుతోంది. నల్లగొండ జిల్లాపరిధిలోనే పరిస్థితి ఇలా ఉంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని వేలచెట్లను నరికేస్తున్నారనే ఆందోళన నెలకొంది. దీంతోపర్యావరణానికి విఘాతం కలగడంతోపాటు కలపను కాల్చేబొగ్గు బట్టీల కారణంగా వెలువడే పొగ, విష వాయువులతో భారీగా కాలుష్యం తలెత్తుతోంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలంలో కుర్మేడు, నెల్వలపల్లి, చింతపల్లి, వింజమూరు, ఉమ్మాపురం, అనాజిపురం తదితర గ్రామాలలో విచ్చలవిడిగా బొగ్గు బట్టీలు ఏదేచ్ఛగా కాలుస్తున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు వాయు కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి కాలుష్యం విడుదలతున్న బొగ్గుబట్టిల ఆగడాలను అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండలం లోని పలు గ్రామాలలో చెట్ల నరికివేత కొనసాగుతోంది బొగ్గు బట్టీల కాంట్రాక్టర్లు కలపను కాల్చి బొగ్గుగా మార్చేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు వందల ఏళ్ల వయసున్నా చెట్లు కూడా కాంట్రాక్టర్ల గొడ్డలి వెటుకు నేలకూలుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో అటవీ భూముల్లో పొలాలల్లో రహదారుల వెంట ఉన్న వేప, కానుగు తుమ్మ, నమిలి తదితర చెట్లను విచ్చలవిడిగా నరికి కలపను బొగ్గుబట్టిల్లో కాల్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పై విషయాన్ని పరిగణలోకి తీసుకొని బొగ్గుబట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన

## - చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీనమోని యాదయ్య.




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 23 :** విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రతియేటా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణతో పాటు వారోత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం నాడు ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపల్లి విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరయ్యారు. చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీనమోని యాదయ్య విద్యార్థులకు శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు నిర్వహిస్తున్న విధి విధానాలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై యాదయ్య మాట్లాడుతూ పోలీసులు వినియోగించే ఆయుధాలు.. వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల సందేహాల్ని నివృత్తి చేశారు.పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అనేకచోట్ల అమరవీరుల వారోత్సవాలు జరుగుతున్నాయని,ఈ సందర్భంగానే పోలీసు శాఖలో వివిధ సందర్భాల్లో ఉపయోగించే తుపాకులు, ఆయుధాలు, సాంకేతిక తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్ లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూమ్,రిసెప్షన్,పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు, నూతన చట్టాలు, టెక్నాలజీ గురించి తెలియజేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, చట్టాలను గౌరవించి, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాలవలలో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధన, మాన, ప్రాణ, రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వింజమూరు కృష్ణ మాదిగ



**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 23 :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో, చింతపల్లి మండలంలో నూతన కమిటీని బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా, కొడుదుటి లక్ష్మణ్,ఉపాధ్యక్షులుగా నల్ల కాశయ్య, కార్యదర్శిగా ఎర్ర కిరణ్, సహాయ కార్యదర్శి గా కొడుదుటి జంగయ్య, రామకృష్ణ, ఎన్నికయ్యారు.. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ దేవరకొండ ఇంచార్జిగా ఆరెకంటి యాదగిరి, ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జిగా నల్ల శ్రీకాంత్ ఎన్నికైనారు.ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, శ్రీనివాస్ మాదిగ, నాగార్జున మాదిగ, ఆరెకంటి యాదయ్య, మాసని పెద్దయ్య, బావండ్లపల్లి చెన్నయ్య,ఆరెకంటి జంగయ్య, ఇరిగి శేఖర్,నల్ల శంకర్, విజయ్ కుమార్, తదితరులు నూతన కమిటీ ఎన్నికలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటూ నిర్బంధన పాలన కొనసాగించడం సిగ్గుచేటు

## - బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు




**దేవరకొండ, శాసనసభ న్యూస్ అక్టోబర్ 23 :** ప్రజాపాలన అంటూ నిర్బంధల పాలన కొనసాగించడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకై ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటారన్న సమాచారంతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ , మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం దారుణం అని ఆయన అన్నారు.పరిశ్రమ ఏర్పాటును ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.ఇంతటి నిర్బంధ పరిస్థితులను సృష్టించి నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు విలువ ఉండదని తెలిపారు.ఇదీ ముమ్మాటికీ అదానీ ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న అరాచక పర్వం అని అన్నారు.పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాసంఘాల నేతల అక్రమ నిర్బంధం దారుణం అని అన్నారు. నియంతృత్వ విధానాలతో ప్రజాభిప్రాయ సేకరణను మమ అనిపించి అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే మరణశాసనం రాస్తారు అని తెలిపారు.

# పత్తి రైతులు సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 23 :** వ్యవసాయ మార్కెట్ కమిటి, వెంకటేశ్వరనగర్ ప్రాంతములోని గల పత్తి రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా!, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25నందు ప్రభుత్వము పత్తికి మద్దతు ధర రూ ॥7,521లుగా ప్రకటించినది. రైతులు పండించిన పత్తి కోనుగోలు చేయుటకు గాను భారత పత్తి సంస్థ(సి.సి.ఐ), చింతపల్లి మండలములోని (4) జిన్నింగ్ మిల్లులు, మర్రిగూడ మండలములోని (2) జిన్నింగ్ మిల్లులనందు పత్తి కోనుగోలు కేంద్రముల ఏర్పాటు చేయడము జరిగినది. ఈ కేంద్రాల నందు సి.సి.ఐ అధికారులు నాణ్యత ప్రమాణాలతో కూడిన అనగా పత్తిలోని తేమశాతం 8% నుండి 12% లోపు వున్న పత్తిమాత్రమే కోనుగోలు చేయబడును. పత్తి రైతుసోదరులకు తెలియ చేయడమేమనగా తమరు పండించిన పత్తిని అరబెట్టుకోని మీ మండల వ్యవసాయ అధికారి (ఎ.ఓ) / (ఎ.ఇ.ఓ) దగ్గర తేమశాతం నిర్ధారించుకొని, మీ దగ్గరలోని ఏదైన జిన్నింగ్ మిల్లు నందు ఏర్పాటుచేసిన సి.సి.ఐ కేంద్రములకు తీసుకోనిపోగలరు. మీరు ఏలాంటి పత్తి బోకర్లుకు పత్తి తక్కువధరకు అమ్మకంచేయరాదు అని కోరారు. అలాగే సి.సి.ఐ కొనుగోలు కేంద్రముల వివరమలు, పత్తి అమ్మకం వివరమలు,తదుపరి తక్పట్టి పేమెంట్ ఇతర వివరమల కోరుకు వాట్సాప్ హెల్ప్ లైన్ నెం 88972 81111.కాటన్ పర్చేస్ అఫీసర్ మాల్ పత్తికోనుగోలు కేంద్రం వెంకటేశ్వరనగర్,చైర్ పర్సన్ వ్యవసాయ మార్కెట్ కమిటి, వెంకటేశ్వరనగర్.

# అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రహరీ కూల్చివేత

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** సుందరీకరణలో భాగంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం చుట్టూ జీహెచ్ఎంసీ ప్రహరీ నిర్మించడం వివాదాస్పదమైంది.మంగవారం రాత్రి అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ సమితి నాయకుడు గుడిమల్ల వినోద్ కుమార్ తన అనుచరులతో కలిసి.. అదేరోజు అర్ధరాత్రి అక్కడకు చేరుకుని దానిని కూల్చివేశారు. విగ్రహం వద్ద బైఠాయించి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి అవమానం జరిగేలా నిర్మాణాలు చేపడితే ఊర్కోబోమని హెచ్చరించారు.బుధవారం మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, జైభీంసేన ఫైట్ ఫర్ రైట్ అధినేత బల్వంతరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహంవద్ద నిరసన వ్యక్తం చేశారు. అభిప్రాయ సేకరణ తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఏసీపీ సంజయ్ కుమార్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ.. సుందరీకరణ పేరుతో ప్రహరీ నిర్మించి అంబేడ్కర్ విగ్రహం కనిపించకుండా చేయడం దారుణమని మండిపడ్డారు. మరోవైపు.. ప్రహరీ కూల్చివేత విషయంపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సైఫాబాద్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేటీఆర్ ప్రేరణతోనే ప్రహరీ కూల్చివేత: కాంగ్రెస్‌బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆయన పీఏ బండారు తిరుపతి, పార్టీ నేత క్రిశాంక్‌లపైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ కాంగ్రెస్ నేతలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నాగరిగారి ప్రీతం, మెట్టు సాయికుమార్‌లు అదనపు డీజీ మహేషభగవత్‌ను కోరారు. అంబేడ్కర్ విగ్రహం చుట్టూ నిర్మించిన ప్రహరీని బీఆర్ఎసకు చెందిన కొందరు కూల్చి వేశారని డీజీ దృష్టికి తెచ్చారు. కేటీఆర్, క్రిశాంక్, బండారు తిరుపతి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రేరణతోనే వారు ఈ దారుణానికి పాల్పడ్డారని పేర్కొన్నారు.

# ఈడీ ప్రశ్నల వర్షం..

## భూముల కేటాయింపుపై ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను 7 గంటలపాటు విచారించిన ఈడీ ప్రత్యేక బృందం
## నేడు మరోసారి విచారణకు రావాలని ఆదేశాలు
## గత ప్రభుత్వంలోని కీలక నేతల మెడకు ఈడీ ఉచ్చు?
## వారికీ నోటీసులు జారీ చేసి ప్రశ్నించే అవకాశం

హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : మాజీ కలెక్టర్, ప్రస్తుత పశుసంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శి అమోయ్ కుమార్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి చేరుకున్న అమోయ్‌ని సాయంత్రం వరకు ఈడీ ప్రత్యేక బృందం ప్రశ్నించింది. సమన్లలో పేర్కొన్న విధంగా పలు పత్రాలను అమోయ్ వెంట తీసుకెళ్లగా... ఈడీ అధికారులు వాటిని పరిశీలించినట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ పని చేసినప్పుడు మహేశ్వరం మండలం నాగారంలో వందల కోట్ల రూపాయల విలువైన భూదాన్ భూముల్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన అంశంపైనే ఈడీ అధికారులు ప్రధానంగా ప్రశ్నించినట్లు తెలిసింది.నాగారంలో 42 ఎకరాల ప్రభుత్వ భూమిని మహేశ్వరం తహసీల్దార్ జ్యోతి, మరికొందరు అధికారులు కలిసి ప్రైవేటు సంస్థకు అప్పగించగా.. ఈ విషయమై స్థానికులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు జ్యోతితోపాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై గతంలోనే విజిలెన్స్ విభాగం విచారణ జరిపింది. పోలీసు కేసు, విజిలెన్స్ విచారణ ఆధారంగా ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను ఈడీ బృందం ప్రశ్నించినట్లు తెలిసింది. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా ఉన్న సమయంలోనే శేరిలింగంపల్లి, నానక్‌రాంగూడ భూములకు సంబంధించి అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటి విషయంలోనూ ఈడీ అధికారులు ఆరా తీశారు. అమోయ్ కుమార్‌ను 7



గంటల పాటు సుదీర్ఘంగా విచారించిన ఈడీ.. గురువారం మరో సారి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. విచారణ అనంతరం తిరిగి వెళ్లే సమయంలో మీడియాతో మాట్లాడేందుకు అమోయ్ కుమార్ నిరాకరించారు.

**నాయకుల మెడకు ఈడీ ఉచ్చు**

మహేశ్వరం పరిధిలోని భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే క్రమంలో భూములకు సంబంధించి జరిగిన వందల కోట్ల లావాదేవీల్లో అప్పటి ప్రభుత్వంలో కీలక నాయకుల ప్రమేయం ఉందన్న ఆరోపణలున్నాయి. ఇద్దరు మంత్రులతోపాటు వారి కుటుంబ సభ్యులకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టాయని ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా మహేశ్వరం భూముల విషయంలో విచారణ జరుపుతున్న ఈడీ మరింత లోతుగా ముందుకెళ్తే గత ప్రభుత్వ నాయకుల ప్రమేయం కూడా బయటపడే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు తమ వద్ద ఉన్న సమాచారం మేరకు ఐఏఎస్ అమోయ్‌ని విచారిస్తున్న ఈడీ బృందం... తమకు లభించే వివరాల మేరకు అవసరమైతే నాయకులకు నోటీసులు జారీ చేసి ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు..

హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పవద్దంటూ ప్రజలు ముక్తకంఠంతో స్పష్టంచేశారు. 63.8 ఎకరాల్లో ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో బుధవారం రామన్నపేటలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రజల ఆందోళన, వారిని నిలువరించేందుకు పోలీసుల ప్రయత్నంతో ఉద్రిక్తత ఏర్పడింది. తమ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని, 'అంబుజా గో బ్యాక్' అంటూ ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సమీపంలోని 10 గ్రామాల నుంచి యువకులు, మహిళలు, రైతులు ట్రాక్టర్లు, మోటారుసైకిళ్లపై తరలివచ్చి నిరసన తెలిపారు. కాలుష్యకారక సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే చేతి, కుల వృత్తులు, వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.



సదస్సుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు వెళ్లిపోవాలని స్థానికులు నినాదాలు చేయడంతో వారు తిరుగుముఖం పట్టారు. సదస్సు మధ్యలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.బెన్‌షాలోంను ప్రజలు అడ్డుకున్నారు. ఫ్యాక్టరీని నెలకొల్పబోమని ఇప్పుడే ప్రకటించాలని పట్టుబట్టారు. వారిని పోలీసులు అడ్డుకుని.. అదనపు కలెక్టర్‌ను వాహనం ఎక్కించారు.ఆ వాహనాన్ని ప్రజలు వెంబడిస్తూ 'అంబుజా గో బ్యాక్' అని నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రజల అంగీకారం లేకుండా పరిశ్రమను ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. సదస్సుకు బయలుదేరిన మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య నల్లమోతు భాస్కర్‌రావు, గాదరి కిషోర్ కుమార్, నోముల భగత్‌ను వేర్వేరుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.

# 2021లోనే బ్యారేజీల్లో లోపాలు గుర్తించాం..

హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలను గుర్తించి, 2021 అక్టోబరు, నవంబరులోనే రామగుండం ఈఎన్‌సీగా ఉన్న నల్లా వెంకటేశ్వర్లుకు నివేదికలు ఇచ్చినా... నష్ట నివారణ చర్యలు తీసుకోలేదని ఈఎన్‌సీ(ఓ అండ్ ఎం) బి.నాగేంద్రరావు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా బుధవారం ఈఎన్‌సీ నాగేంద్రరావును కమిషన్ విచారించింది. దాదాపు మూడున్నర గంటల పాటు 120కి పైగా ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టింది.

**బ్యారేజీల వైఫల్యానికి ఓ అండ్ ఎం కూడా ఒక కారణమేనా?**

ఈఎన్‌సీ(ఓఅండ్ఎం)కి క్షేత్ర స్థాయిలో అధికారుల వ్యవస్థ లేదు. ఏమైనా సమస్యలున్నాయని క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందితే.. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. అయితే, కాళేశ్వరంలోని మూడు బ్యారేజీల్లో సమస్యలు/లోపాలు ఉన్నట్లు రామగుండం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు నుంచి మాకు ఎప్పుడూ రిపోర్టులు రాలేదు. కానీ, 2021అక్టోబరు 25, మళ్లీ నవంబరు 24న బ్యారేజీలను పరిశీలించినప్పుడు.. ఎగువ, దిగువ భాగంలో సీసీ బ్లాకులు చెల్లాచెదురైనట్లు, వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు గుర్తించి, ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లుకు నివేదికలు ఇచ్చాం. వాటి ఆధారంగా బ్యారేజీల రక్షణకు చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. ఆ పని చే యలేదు.

**తనిఖీ నివేదికలు మీ వద్ద ఉన్నాయా?**

**ఉన్నాయి. ఇవిగో నివేదికలు అని కమిషన్‌కు రెండు రిపోర్టులు ఇచ్చారు.**

**డిఫెక్ట్ లయబుల్టీ కాలంలో మరమ్మతులు చేయాలని నిబంధనల్లో ఉందా?**

నిర్మాణం పూర్తయ్యాక రెండేళ్లపాటు డిఫెక్ట్ లయబుల్టీ కాలం(డీఎల్‌పీ)ఉంటుంది. ఆ కాలంలో బ్యారేజీ దెబ్బతింటే... మరమ్మతుల బాధ్యత నిర్మాణ సంస్థదే. డీఎల్‌పీలో బ్యారేజీల రక్షణకు చర్యలు తీసుకోవాలని, వానాకాలానికి ముందు, తర్వాత, మధ్యలో తనిఖీలు చేసి, నివేదికలు అందించాలని కోరినా.. వాళ్లు పట్టించుకోలేదు.ఐఎస్ కోడ్‌ను, సీడబ్ల్యూసీ మ్యానువల్‌ను పాటించలేదు.బ్యారేజీల నిర్మాణం, డీఎల్‌పీ పూర్తయినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారా? బ్యారేజీలు డ్యామ్ సేఫ్టీ చట్టం పరిధిలోకి వచ్చాయా?

బ్యారేజీల నిర్మాణం, డీఎల్‌పీ పూర్తయినట్లు ఎటువంటి సమాచారం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు ఇవ్వలేదు. 2021లో డ్యామ్‌సేఫ్టీ చట్టం అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత 2023లో కొన్ని సవరణలు చేశారు. ఆ సవరణల ప్రకారం స్పెసిఫైడ్ ప్రాజెక్టుల జాబితాలో బ్యారేజీలను చేర్చారు. గేట్ల ఆపరేషన్ ప్రొటోకాల్‌ను పాటించినట్లు సమాచారం లేదు. దాంతో వరద ఉధృతికి దిగువన నిర్మాణాలన్నీ దెబ్బతిన్నాయి.

**బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని ఆదేశించింది ఎవరు?**

నీటి నిల్వలు పెంచాలని మేము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. రామగుండం ఈఎన్‌సీకి మౌఖిక ఆదేశాలు వచ్చినట్లున్నాయి.

గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ పాటించకపోవడం వల్లే మేడిగడ్డ కుంగిందా?

మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలు తెలియదు. నిర్మాణ సంస్థలు పనులు చేశాయా...? లేదా అనేది తెలియదు. బ్యారేజీల్లో డ్యామేజీలను గుర్తించినా, సరిచేయకుండా బిల్లులు విడుదల చేశారా?

తనిఖీలు చేసి, డ్యామేజీ జరిగినట్లు నివేదికలు ఇచ్చినా చర్యలు తీసుకోలేదు. ప్రొటెక్షన్ వర్క్‌లు చేపట్టాలని కోరినా పట్టించుకోలేదు.



అలాంటప్పుడు ఈఎన్‌సీ ఓ అండ్ ఎం పోస్టు ఎందుకు? అలంకారానికా?

బ్యారేజీల్లో ఓ అండ్ ఎం పనులు చేసే బాధ్యత సంబంధిత చీఫ్ ఇంజనీర్‌దే. ప్రాజెక్టుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ప్రతిపాదనలు తెప్పించుకొని, వాటి ప్రకారం పనులు చేయించాలని కోరడమే మా బాధ్యత. మ్యానువల్, సర్క్యులర్ల జారీ, వాటిని పాటించాలని కోరడం వరకే మా బాధ్యత.

బ్యారేజీల్లో నిల్వలు తగ్గిస్తే పనులు చేస్తామని నిర్మాణ సంస్థలు కోరాయా?

బ్యారేజీల్లోనీటి నిల్వ వల్ల ఎగువ భాగంలో మరమ్మతులు చేయలేని పరిస్థితి ఉండడం వాస్తవమే. కానీ..దిగువ భాగంలోనూ మరమ్మతులు చేయలేదు. నిర్మాణ సంస్థలు ఆ విధంగా కోరినట్లు సమాచారం లేదు.

బ్యారేజీల్లో లోపాలున్నాయని నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోని అధికారులు ఎవరు? వారిపై ఫిర్యాదు చేశారా?

ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,ఆ తర్వాత ఎస్ఈలు, సీఈలదే బాధ్యత. వారిపై యాక్షన్ టేకెన్ రిపోర్టును మాత్రమే కోరాం.

ఈ బ్యారేజీలు నీటి నిల్వ కోసం కాదని మీకు తెలుసా? నీటి నిల్వ వల్లే ఇసుక జారి.. బ్యారేజీ కుంగింది వాస్తవమేనా?

నిజమే. ఉన్నతస్థాయి ఆదేశాల వల్లే నీటిని నిల్వ చేశారు. నిల్వ వల్ల బ్యారేజీలపై ఒత్తిడి పెరిగి... ఇసుక జారే అవకాశాలుంటాయి.

3బ్యారేజీలు సంపూర్ణంగా పూర్తయ్యాయా? క్వాలిటీ కంట్రోల్ నిబంధనల ప్రకారం మెటీరియల్‌కు పరీక్షలు జరిగాయా?

అన్నారం, సుందిళ్లలో పనులు పూర్తయ్యాయి. మేడిగడ్డలో నిబంధనల ప్రకారం పనులు జరగలేదు. నిర్మాణ బాధ్యతలు చూసే అధికారులే పరీక్షలు చేసి, మెటీరియల్‌ను వినియోగించడానికి అనుమతించాల్సి ఉంటుంది.

**మరో ఇద్దరు అధికారుల విచారణ**

వరదల అనంతరం బ్యారేజీలు ఏమైనా దెబ్బతిన్నాయా? లేదా? అని పరిశీలించడానికి మనస్సాక్షిగా అంగీకరించలేదా? అని క్వాలిటీ కంట్రోల్ మాజీ చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్‌ను కమిషన్ ప్రశ్నించగా... నిర్మాణం అనంతరం బ్యారేజీల తనిఖీ బాధ్యత తమపై ఉండదని, నిర్మాణం జరిగే క్రమంలో బిల్లులు ఇచ్చే క్రమంలో క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ అవసరమని అజయ్‌కుమార్ బదులిచ్చారు. డిఫెక్ట్ లయబుల్టీ కాలంలో పనులు చేయకపోతే నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకున్నారా? అని మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సర్దార్ ఓంకార్ సింగ్‌ను కమిషన్ ప్రశ్నించగా.. అసంపూర్తి పనులపై నిర్మాణ సంస్థలకు నోటీసులు ఇచ్చామని ఆయన బదులిచ్చారు.

**నేడు విచారణకు నల్లా వెంకటేశ్వర్లు**

రామగుండం మాజీ ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లును కాళేశ్వరం విచారణ కమిషన్ గురువారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేయనుంది. ఇప్పటికే ఒకసారి విచారణ పూర్తి కాగా.. గురు, శుక్రవారాల్లో ఆయన్ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది.

## మహాత్మా గాంధీ శాంతి పురస్కారం-2024 ను

# అందుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు

### అవార్డు గ్రహీతను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







**చండూర్ అక్టోబర్ 23 (శాసనసభ న్యూస్) :** డాక్టర్ కోడి శ్రీనివాసులు గత పది సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో ముందుంటూ, ఈ సంవత్సరం గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను గుర్తించిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ మంగళవారం రోజు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు- 2024ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్, బీసీ కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ గార్ల చేతుల మీదుగా అందించి ఘనంగా సత్కరించారు. అవార్డు తీసుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించి, తదనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా పేదలకు మరెన్నో సేవలు ముందుకు తీసుకురావాలని, దానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ, హోమియో మెడిసిన్ పంపిణీ, కూతుర్లు కుమారులు లేని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పుట్టినరోజు సమయాలలో అనాధలకు అన్నదానం-నిత్యావసర సరుకులు పంపిణీ, వరదలు సంభవించిన సమయంలో నిధుల సేకరణ వాటి పంపిణీ మొదలగు కార్యక్రమాల గురించి తెలుసుకున్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిందని తెలిపారు. తనను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదరాబాద్, శాసన సభ




**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** జీహెచ్ఎంసీలో దారుణంగా పడిపోయిన నిర్మాణ అనుమతుల ఆదాయం.. 2023-24తో పోలిస్తే ఏకంగా రూ.300కోట్లు తగ్గిన ఆదాయంహైదరాబాద్ - బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు తగ్గడంతో.. జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళికా విభాగం ఆదాయం గణనీయంగా తగ్గింది. గత మూడు, నాలుగేళ్లతో పోలిస్తే నిర్మాణ అనుమతులు, నివాసయోగ్య పత్రాల జారీ రుసుము రాబడిలో తగ్గుదల కనిపిస్తోంది. కిందటి సంవత్సరం (2023-24)తో పోలిస్తే ఏకంగా రూ.300 కోట్లు, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25) కంటే రూ.350 కోట్లకుపైగా ఆదాయం తగ్గడం గమనార్హం. నిర్మాణ అనుమతుల జారీ రుసుమే పట్టణ ప్రణాళికా విభాగానికి ప్రధాన ఆదాయ వనరు. కానీ, ఈ ఏడాది భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులు గణనీయంగా తగ్గాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1107.29 కోట్ల ఆదాయం రాగా.. ఏప్రిల్ నుంచి అక్టోబరు 20వ తేదీ వరకు రూ.750 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇప్పటి వరకు కేవలం రూ.450 కోట్లు మాత్రమే సమకూరింది...

# పరిశ్రమలు తరలిపోతాయి..



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** హెచ్టీ కేటగిరిలోని 33కేవీ, 133కేవీ విద్యుత్ చార్జీలను 11కేవీతో సమానంగా పెంచాలని, కొత్తగా స్టాండ్‌బై, గ్రిడ్ సపోర్ట్, అన్‌బ్లాకింగ్ చార్జీలు విధించాలని డిస్కమ్‌లు చేసిన ప్రతిపాదనలపై 'ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ (ఫ్యాప్సీ)' తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇలాగైతే పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. 2024-25లో రూ.1,221 కోట్ల విద్యుత్ చార్జీల పెంపును ప్రతిపాదిస్తూ ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)పై బుధవారం విద్యుత్ భవన్‌లో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) నిర్వహించిన బహిరంగ విచారణలో పెద్ద సంఖ్యలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈఆర్సీ చైర్మన్ టీ శ్రీరంగారావు, సభ్యులు ఎండీ మనోహర్ రాజు, బండారు కృష్ణయ్య నిర్వహించిన బహిరంగ విచారణలో తొలుత దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ తమ ప్రతిపాదనలను వివరించారు. ఈ నెల 28న ఈఆర్సీ కొత్త టారిఫ్ ఆర్డర్ ఇవ్వనుంది. దాంతో పెరిగిన ఛార్జీలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అశాస్త్రీయ, అవాస్తవిక అంచనాల ఆధారంగా గతంలో అడ్డగోలుగా చేసుకున్న కొనుగోలు ఒప్పందాల (పీపీఏ)తోనే వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో మిగులు విద్యుత్ ఉండబోతోందని నిపుణులు, పారిశ్రామిక, వాణిజ్య సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ పరిస్థితిల్లో వచ్చే ఐదేళ్లలో కొత్తగా 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. ఫ్యాప్సీ ప్రతినిధి రమణ్‌దీప్ సింగ్, తెలంగాణ ఐరన్, స్టీల్ తయారీదారుల సంఘం ప్రతినిధి వినోద్ అగర్వాల్, ఏపీ, తెలంగాణ ప్లాస్టిక్ తయారీదారుల సంఘం ప్రతినిధి శంకర్ డిస్కమ్‌ల ప్రతిపాదనలను వ్యతిరేకించారు. అడ్డగోలు విధానాలే విద్యుత్ సంస్థల ఆర్థిక సంక్షోభానికి కారణమన్నారు. గత ప్రభుత్వం మూడు పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచిందని, చివరిసారిగా 2022-23లో ఒకేసారి ఏకంగా రూ.5,596 కోట్ల చార్జీలు పెంచిందన్నారు. రూ.1221 కోట్ల విద్యుత్ చార్జీల పెంపును మాత్రమే ప్రతిపాదించినట్టు ప్రస్తుత ప్రభుత్వం చెప్పుకోవడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు, 2024-25లో ఇంకా 5 నెలలే మిగిలి ఉన్నాయని, దాంతో ఏటా రూ.3వేల కోట్లకు పైనే చార్జీలు పెరుగుతాయన్నారు. కొత్త విద్యుత్ కనెక్షన్లకు లైన్ చార్జీల వసూలుకు ప్రతిపాదించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దక్షిణ డిస్కం ప్రతిపాదనలు ఒప్పుకుంటే సామాన్యులకు తీవ్ర నష్టం జరుగుతుందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి అన్నారు. పేదలు, మధ్య తరగతిపై భారం వేయం: సీఎండీ పేద, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం వేయట్లేదని, వారి విద్యుత్ చార్జీలపై ఎలాంటి పెంపు ఉండదని దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖీతెలిపారు. ఇళ్లకు నెలకు 300 యూనిట్లకుపైగా వినియోగించేవారి ఫిక్స్‌డ్ చార్జీలపై స్వల్ప పెంపు ప్రతిపాదించినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా, మరమ్మతుల్లో పారదర్శకత కోసం టీజీఎయిమ్స్ యాప్‌ను తీసుకొస్తున్నామన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లకు (ఎల్‌టీ-ఈవీ) ఫిక్స్‌డ్ చార్జీల నుంచి మినహాయింపు ఇస్తున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులకు రైతుల కష్టాలు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భారతీయ కిసాన్ సంఘ్ నేత డీ రాము తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది రాకపోవడంతో రైతులే మరమ్మతులకు ప్రయత్నించి విద్యుదాఘాతంతో మరణిస్తున్నారన్నారు. పాడి పరిశ్రమకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని యాదవ్ మహాసభ జాతీయ కార్యదర్శి రమేశ్ యాదవ్ కోరారు.

## గొంతులో దోసె ఇరుక్కుని వ్యక్తి మృతి.. ఈ తప్పు అస్సలు చేయొద్దంటున్న డాక్టర్లు



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** ఒక్కోసారి చూడటానికి, వినడానికి కొన్ని ఘటనలు చాలా షాకింగ్‌గా అనిపిస్తాయి. అలాంటి ఘటనే నాగర్ కర్నూలు జిల్లాలో జరిగింది. దోసె ఓ వ్యక్తి ప్రాణం పోవటానికి కారణమైంది. అలాగని దోసె కారణంగా ఫుడ్ పాయిజన్ అయ్యి.. ఆ వ్యక్తి చనిపోలేదు. దోసె తింటూ చనిపోయాడు. వినడానికే షాకింగ్‌గా ఉన్న ఈ విషాద ఘటన నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో చోటుచేసుకుంది. కల్వకుర్తికి చెందిన 41 ఏళ్ల వెంకటయ్యకు మద్యం తాగే అలవాటుంది. యథాప్రకారమే మద్యం సేవించాడు వెంకటయ్య. ఆ తర్వాత భోజనం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఇక దోసె తింటున్న సమయంలో అకస్మాత్తుగా అది గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో వెంకటయ్య ఊపిరాడక ఇబ్బందులు పడ్డాడు. శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది రావటంతో కొద్దిసేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.